


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక





సంపుటి : 05 సంచిక : 133 పేజీలు : 8
బుధవారం 22-10-2025 వెల : 5/-
హైదరాబాద్
ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక
HYDERABAD

# బండ్లగూడలో 100 కోట్ల
# భూ కుంభకోణం

## - ‘దొంగ’ స్వాతంత్ర సమరయోధుడి పేరుతో భారీ దోపిడీ

-సూత్రధారి దేప భాస్కర్ రెడ్డికి అధికారుల అండ.?
-”అక్రమం జరిగిందిలా..” విభాగానికి పక్కా ప్లాన్‌తో పంగనామం
-నకిలీ ‘కనకయ్య’ను సృష్టించి.. లేని భూ కేటాయింపును ఉన్నట్లు చూపించి
-అధికారుల అండదండలు.. తహసిల్దార్ నుంచి కలెక్టర్ వరకు
-లేని ‘పైసల్ పట్టీ’తో తహసిల్దార్ నివేదిక.. ఫైల్ మాయం చేసిన ఆర్డీవో.. గుడ్డిగా ఆమోదించిన కలెక్టర్
-పభుత్వానికి సవాల్ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి: బాబా గౌడ్
-ప్రభుత్వం తక్షణమే ఇట్టి భూమిపై క్రయవిక్రయాలు జరగకుండా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు ఆదేశాలు జారీ చేయాలి
-అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి, ఆస్తులు జప్తు చేయాలని డిమాండ్









హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజాధనాన్ని దోచుకోవడానికి కొందరు అక్రమార్కులు ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనం. ఏకంగా స్వాతంత్ర సమరయోధుల పేరును వాడుకుని, కొందరు అవినీతి అధికారులతో కుమ్మక్కై వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాజేసిన బాగోతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో వెలుగుచూసింది. ఉప్పల్ మండలం బండ్లగూడలోని సర్వే నెం. 36/5 లో గల సుమారు 10 ఎకరాల (ఏసి.10-00 గుంటలు) ప్రభుత్వ భూమిని, దాని విలువ నేడు రూ. 100 కోట్లకు పైమాటే, రాజకీయ నాయకుడు, భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దేప భాస్కర్ రెడ్డి కొందరు అధికారుల అండతో కొల్లగొట్టినట్లు స్పష్టమవుతోందని బాబా గౌడ్ ఆరోపించారు. ఈ మొత్తం అక్రమ దందాకు అప్పటి తహసిల్దార్ ఉప్పల్ రమేష్ కుమార్, అప్పటి కీసర ఆర్డీవో లచ్చి రెడ్డి, అప్పటి కలెక్టర్ ఎం వి రెడ్డి తమ అధికార దర్పాన్ని దుర్వినియోగం చేస్తూ సహకరించినట్లు కీసర ఆర్డీవో తాజా నివేదిక (లేఖ సంఖ్య. బి/577/2025, తేది: 18.09.2025) బట్టబయలు చేసింది.

**అక్రమం జరిగిందిలా..**

ఈ భారీ కుంభకోణానికి సూత్రధారులు వేసిన పథకం చాలా పకడ్బందీగా ఉంది. బండ్లగూడ సర్వే నెం. 36/5 లోని 10 ఎకరాల భూమిని రాచకొండ కనకయ్య అనే వ్యక్తికి స్వాతంత్ర సమరయోధుల కోటా కింద ప్రభుత్వం కేటాయించినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. వాస్తవానికి, రాచకొండ కనకయ్య స్వాతంత్ర సమరయోధుడే కాదని, అసలు అలాంటి కేటాయింపే జరగలేదని రెవెన్యూ విచారణలో తేలింది. 1987-88 పహాణీలో ‘రాచకొండ కనకయ్య’ పేరును అనుమానాస్పదంగా, భిన్నమైన చేతిరాతతో చొప్పించారు. ఈ పేరు చేర్చడానికి ఎలాంటి అసైన్‌మెంట్ ఫైళ్లు, ప్రొసీడింగ్‌లు తహసిల్దార్ లేదా ఆర్డీవో కార్యాలయాల్లో లేవు. అంటే, ఇది ఒక కల్తీ డాక్యుమెంట్ (ఫ్రాడ్ ఎంట్రీ) అని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ దొంగ రికార్డును ఆధారంగా చేసుకుని, దేప భాస్కర్ రెడ్డి బినామీలు నకిలీ జిపిఏ లు, సేల్ డీడ్‌లు సృష్టించి, ఆ భూమికి నిరభ్యంతర పత్రం (ఎన్ ఓ సి) కోసం దరఖాస్తు చేసుకున్నారు.

**అధికారుల అండదండలు.. ముడుపుల మాయ!**

ఇక్కడే అవినీతి అధికారుల అసలు పాత్ర మొదలైంది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే, ముడుపులకు కక్కుర్తిపడి అక్రమార్కులకు కొమ్ముకాశారు.

**అప్పటి తహసిల్దార్ ఉప్పల్ రమేష్ కుమార్**

ఇతను ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించాడు. ఎటువంటి ఆధారాలు, ఫైళ్లు లేకపోయినా, “1962-63 పైసల్ పట్టీ” ప్రకారం రాచకొండ కనకయ్యకు స్వాతంత్ర సమరయోధుల కోటా కింద భూమి కేటాయించినట్లు బి/781/2018 (తేది: 04.05.2018) నెంబర్ తో ఉన్నతాధికారులకు పచ్చి అబద్ధపు నివేదిక ఇచ్చాడు. గమ్మత్తేమిటంటే, ఆ “పైసల్ పట్టీ” అసలు ఉనికిలోనే లేదని (లభ్యం కావడం లేదు) ప్రస్తుత ఆర్డీవో నివేదిక స్పష్టం చేసింది.

**అప్పటి కీసర ఆర్డీవో లచ్చి రెడ్డి..**

తహసిల్దార్ పంపిన బోగస్ నివేదికను కనీసం పునఃపరిశీలన (క్రాస్ వెరిఫికేషన్) చేయకుండా, లచ్చి రెడ్డి గుడ్డిగా దానిని ఫార్వార్డ్ చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాలన్న సోయి లేకుండా, అక్రమార్కులకు అనుకూలంగా వ్యవహరించారు. ఇతను పంపిన నివేదిక ఫైల్ (బి/651/2018) కూడా ప్రస్తుతం ఆర్డీవో కార్యాలయంలో “మాయం కావడం” ఈ కుంభకోణంలో ఇతని పాత్ర ఎంత లోతుగా ఉందో తెలియజేస్తోంది.

**అప్పటి కలెక్టర్ ఎం వి రెడ్డి..**

కిందిస్థాయి అధికారులు పంపిన ఈ తప్పుడు, అస్పష్టమైన నివేదికల ఆధారంగా, అసలు వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఎన్ ఓ సి ప్రక్రియకు ఆమోదం తెలపడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. దాదాపు వందల కోట్ల పైనే ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతం అవుతుంటే, జిల్లా పెద్దగా ఆయన వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వానికి సవాల్**

ఈ దొంగ స్వాతంత్ర సమరయోధుడి కథ అడ్డం పెట్టుకుని, అవినీతి అధికారులు రమేష్ కుమార్, లచ్చి రెడ్డి, ఎం వి రెడ్డిల అండతో దేప భాస్కర్ రెడ్డి బృందం రూ. 100 కోట్ల విలువైన ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపించారు. కేవలం ఫిర్యాదులు, నివేదికలతో సరిపెడితే సరిపోదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ భూదోపిడీ వెనుక ఉన్న అసలు సూత్రధారి దేప భాస్కర్ రెడ్డిపై, అతనికి సహకరించిన అధికారులైన రమేష్ కుమార్, లచ్చి రెడ్డి, ఎం వి రెడ్డిలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని తక్షణమే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలి. ఎంవి రెడ్డి రిటైర్డ్ అయ్యాడు కాబట్టి అతని పెన్షన్ ను నిలిపివేయాలి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ద్వారా లోతైన విచారణ జరిపించి, వారు అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆ 10 ఎకరాల అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకుని, “ప్రభుత్వ భూమి” అని బోర్డు పాతాలి అని బాబా గౌడ్ కోరారు.

## జనజీవన స్రవంతిలో కలవండి

**- మావోయిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు**





## శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

**- మంగళగిరిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**




## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారీగా నామినేషన్లు

**-పోటీ మాత్రం ముగ్గురు మధ్యే!!**



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక



# జనజీవన స్రవంతిలో కలవండి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి పోలీసులపై ప్రశంసలు కురిపించారు. పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని, విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడన్నారు. ఒకవైపు నెత్తురు చెందుతున్నా, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించు కోవడం మనందరి కర్తవ్యం అన్నారు. మనకున్న బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న"పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు.

**దేశం కోసం పోలీసుల ప్రాణత్యాగాలు**

పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరో పోలీసులు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు. వారందరికీ పేరు పేరునా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. గ్రేహౌండ్స్ కమాండోలు టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారు.

**నిజామాబాద్ కానిస్టేబుల్**
**కుటుంబానికి పరిహారం, ఇంటి స్థలం**

మూడు రోజుల కింద నిజామాబాద్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీ తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం.

**రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానం**

29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించాం. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా.

తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం. ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చాం. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.

**సైబర్ క్రైమ్ పెరిగింది**

మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది. సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి. కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది. మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.

**మహిళా ఐపీఎస్‌లకు కీలక పదవులతో దేశానికి ఆదర్శం..**

ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది. పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీ రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం.

**తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం**

సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి భారీ ఆర్థికసాయం**

తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం.

**క్రీడాకారులకు ఉద్యోగాలిచ్చి గౌరవం**

ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. కాబట్టి పోలీసులు తమ వృత్తి నిర్వహణలో వీటిని పాటించడానికి ప్రయత్నించాలి. ప్రజల సమస్యల పరిష్కారం, నేరాల నిరోధం, పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా మీ బాధ్యతలు ఉండాలి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్ ను అనుసరించాలి.ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారీగా నామినేషన్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న చాలా మంది నామినేషన్లు వేశారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్లు గడువు ముగిసింది. ఈ లోపే ప్రధాన పార్టీ అభ్యర్థులు సహా వందల మంది వచ్చి నామపత్రాలు దాఖలు చేశారు. వీటిలో ఎన్ని చెల్లుబాటు అవుతాయి, ఎన్ని తిరస్కరణకు గురి అవుతాయో 24 గంటల్లో తేలిపోనుంది. తర్వాత ఆక్టోబర్ 24 వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. నవంబర్ 11న పోలింగ్ ఉంటుంది.

**చివరి రోజు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి**

బీజేపీ తరఫున జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయన చివరి రోజు నామినేషన్ వేశారు. భారీ ర్యాలీగా వచ్చిన ఆయన నామినేషన్ వేశారు. ఆయనతోపాటు సీనియర్ లీడర్లు ఉన్నారు. ఈ స్థానంలో బరిలో నిలబడేందుకు చాలా మంది పోటీ వచ్చినప్పటికీ చివరి వరకు అన్ని కాలిక్యులేషన్స్ వేసుకొని దీపక్‌రెడ్డికే బీజేపీ అధినాయకత్వం ఛాన్స్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీలో ఉంటే, బీఆర్ఎస్ తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత బరిలో నిలబడ్డారు. ఇక్కడ అధికారికంగా ఎన్ని నామినేషన్లు పడ్డా సరే పోటీ మాత్రం ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్యే ఉంటుంది.

**వందల మంది నామినేషన్లు**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను అన్ని పార్టీలు చాలా సీరియస్‌గా తీసుకున్నాయి. అందుకే ప్రభుత్వాన్ని ఎన్ని విధాలుగా ఇరుకున పెట్టాలో అని ప్రతిపక్షాలు ఎదురు చూస్తున్నాయి. వారిని తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. హైడ్రాతో ఇబ్బంది పడ్డవాళ్లు. ప్రభుత్వ పథకాలు అందని వారిని టార్గెట్ చేస్తూ వారంతా తమకు ఓటు వేసేలా ఒప్పించే వ్యూహాల్లో ఉన్నాయి. కానీ ప్రభుత్వం తమకు అనుకూలమైన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యత్నిస్తున్నాయి.

గత రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అనుసరిస్తున్న విధానాలు, గత పదేళ్లుగా ప్రజలు పడిన ఇబ్బందులు గుర్తు చేస్తూ ప్రచారం చేస్తున్నాయి. ఇలా ఎవరికి తోచినట్టు వాళ్లు ప్రజల మనసులు గెలుచుకునేందుకు పావులు కదుపుతుంటే న్యూట్రల్‌గా ఉన్న వాళ్లు, అన్ని పార్టీలపై కోపం ఉన్న వాళ్లు, ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వాళ్లు కూడా జూబ్లీహిల్స్ బరిలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

**150 వరకు నామినేషన్లు**

ప్రభుత్వం చెప్పినట్టు ఇంత వరకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇవ్వడం లేదని ఆరోపించిన నిరుద్యోగులు జూబ్లీహిల్స్‌లో నామినేషన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం నిర్మిస్తున్న ట్రిపుల్ ఆర్ బాధితులు కూడా నామపత్రాలు వేసినట్టు తెలుస్తోంది. ఇలా బాధితులంతా బరిలో ఉండి గేమ్‌ఛేంజర్‌గా మారి తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. ఇలా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. వందకుపైగా దాదాపు 150 వరకు నామినేషన్లు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

**24న సాయంత్ర తుది పోటీదారుల జాబితా**

భారీగా వచ్చిన నామినేషన్లు నేడు అధికారులు పరిశీలిస్తారు. వాటిలో రూల్స్‌కు అనుగుణంగా ఉన్న వాటిని ఉంచుతారు మిగతా వాటిని తిరస్కరిస్తారు. ఇలా కొన్నింటిని తిరస్కరించిన తర్వాత కొన్ని ఫైనలైజ్ అవుతాయి. అప్పుడు కూడా అక్టోబర్ 24 వరకు ఎవరైనా ఉపసంహరించుకునే ఛాన్స్ ఉంది. అప్పుడు కూడా కొందరు తమ నామినేషన్ వెన్కక్కి తీసుకున్న అనంతరం మిగిలిన వాళ్లు తుది పోటీదారులుగా ప్రకటిస్తారు. వారిలో గుర్తింపు పొందిన పార్టీల నుంచి బీఫామ్ ఇచ్చి పోటీ చేస్తున్న వారికి పార్టీ గుర్తును ఇస్తారు మిగతా వాళ్లకు వారు ఎంపిక చేసుకున్న గుర్తులను అధికారులు కేటాయిస్తారు. వీళ్లకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది.

# ఏ శనివారం వస్తారో చెప్పాలి.?

## -హరీష్‌రావుకి మంత్రి అడ్లూరి సవాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ మంత్రి డాక్టర్ అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గంపై ఆయన వ్యాఖ్యలు సమంజసం కాదని వ్యాఖ్యానించారు. మంత్రులను దండుపాళ్యం బ్యాచ్‌తో పోల్చడంపై తీవ్రంగా స్పందించారు. క్యాబినెట్ సమావేశంపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి మండిపడ్డారు. మంత్రివర్గ భేటీలో వ్యక్తిగత అంశాలు చర్చించలేదని తాను ప్రమాణం చేస్తానని, దీనికి హరీష్ రావు సిద్ధమేనా? అని మంత్రి సవాల్ చేశారు. 'సిద్దిపేటలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై హరీష్ రావు ప్రమాణం చేయగలడా? తడిబట్టలతో ఇద్దరం ప్రమాణం చేద్దామా? నా తల్లిదండ్రులపై నేను ప్రమాణం చేస్తాను, సీఎం రేవంత్




రెడ్డి అనుమతి తీసుకొని నేను వస్తాను. నీ (హరీష్) ఆరోపణలు నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో చెప్పాలి. మా సవాల్‌ను హరీష్ స్వీకరించాలి. మంత్రి కొండా సురేఖ కుమార్తె, మా అందరికీ బిడ్డ లాంటిదే' అని మంత్రి అడ్లూరి అన్నారు.అనుచిత వ్యాఖ్యలపై బేషరతుగా హరీష్ రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంత్రివర్గ సమావేశంలో జరగని వాటిని జరిగాయని తప్పుడు ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమని అడ్లూరి ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అంటే అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ పార్టీ అంటూ ధ్వజమెత్తారు. 2014 నుంచి 2023 మధ్య పదేళ్లలో తెలంగాణలో పోలీస్ రాజ్యం నడిచిందని దుయ్యబట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై దాదాపు 600కి పైగా కేసులు నమోదు చేశారని తెలిపారు. అలాగే, ఉస్మానియా విద్యార్థులపై కేసీఆర్ ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేయించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. "పదేళ్లు పాటు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారు' అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కేసీఆర్ కుటుంబంపై కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆత్మరక్షణ కాల్పులపై అనుమానం.?

## -డీజీపీకి మానవ హక్కుల కమిషన్ నోటీసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకీ ఆదేశాలు జారీ చేసింది. నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు.

రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది. అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. గాయపడిన రియాజ్‌ను పోలీసులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఓ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కుని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ మరణించాడు.

# ప్రజారోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

-బస్తీ దవాఖానాలలో పేరుకుపోయిన సమస్యలు

-వైద్యులకు నాలుగు నెలలుగా జీతాలివ్వడంలేదు

-ప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్, హరీశ్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన బస్తీ దవాఖానాలు ప్రస్తుతం సమస్యలతో సతమతం అవుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుపేదలకు వైద్య సేవలను అందించే సదుద్దేశంతో తమ ప్రభుత్వం ఈ బస్తీ దవాఖానాలపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఈ రోజు ఖైరతాబాద్ లోని బస్తీ దవాఖానాను మాజీ మంత్రి కేటీఆర్ సందర్శించారు. అక్కడి వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా తమకు జీతాలు రావడంలేదని అక్కడి మహిళా వైద్యురాలు కేటీఆర్ కు తెలిపారు. ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానాలోనూ ఇదే సమస్య నెలకొందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఇక్కడి వైద్యులకు కూడా నాలుగు నెలలుగా జీతాలు అందడంలేదని చెప్పారు. ఓల్డ్ లింగంపల్లిలోని బస్తీ దవాఖానాను హరీశ్ రావు సందర్శించారు. వైద్యులు, అక్కడికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడారు. మరోవైపు, బోరబండలోని వినాయకరావు నగర్ లో ఉన్న బస్తీ దవాఖానాను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఈ రోజు ఉదయం సందర్శించారు. అక్కడి వైద్యులతో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. వైద్యులు, రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదల చెంతకే వెళ్లి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ సూచనలతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బస్తీ దవాఖానాలను ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. వైద్యులకు నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.

# శబరిమల బంగారం కేసు వెనుక భారీ కుట్ర: హైకోర్టు

: శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని సిట్‌ను జస్టిస్ రాజా విజయరాఘవన్ వి, జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.మంగళవారం ఈ కేసును సంబంధించిన సిట్ తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్‌లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్ పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకోలేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్ర అనుమానాలు ఉన్నాయని చెప్పింది.ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, కుట్రలను పూర్తిగా పరిశీలించాలని సిట్‌ను ధర్మాసనం ఆదేశించింది. సుమారు 500 గ్రాముల బంగారం ఎక్కడికి వెళ్లిందో దేవస్థానం అధికారులకే తెలిసి ఉండవచ్చని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. ఉన్నికృష్ణన్ పొట్టి ఉద్దేశాలు సరైనవి కాదని, అన్ని సంబంధిత పత్రాలు పరిశీలించి తుది నివేదిక సమర్పించాలని సిట్‌కు సూచించింది. ఈ కేసు కేవలం కేరళ పోలీసుల ప్రతిష్ఠకే కాకుండా, హైకోర్టు నమ్మకానికీ సంబంధించినదని బెంచ్ పేర్కొంది. కేసు విచారణ వచ్చే నెలలో మళ్లీ జరుగుతుంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
బుధవారం 22 అక్టోబర్2025

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### బీజేపీ బోయినిపల్లి మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎడపల్లి పరశురాం మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ఒక ప్రకటన విడుదల చేశారు."దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేసిన ఆ వీర జవాన్లకు మనందరం కృతజ్ఞతలు చెప్పాలి.పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రతి స్థాయిలో అండగా నిలవాలి" అని ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించండి

### రాజ్ భవన్ లో వినతిపత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్




తార్నాక(ప్రశ్న న్యూస్)బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరుతూ రాజ్ భవన్ (గవర్నర్ కార్యాలయం) లో వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర అసెంబ్లీ (అన్ని పార్టీలు) ఆమోదించి చట్టం చేశారని ఆ యొక్క చట్టం చేసిన బిల్లును ఆమోదించకుండా ఉండడం సరికాదన్నారు.రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ఇన్ని రోజులు నాన్చుతు ఉండడంవల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు కావాలంటే బీసీ రిజర్వేషన్ల చట్టం రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాలని రాష్ట్ర హైకోర్టు కూడా సూచించిందని హైకోర్టులో బీసీ రిజర్వేషన్లు నిలబడాలంటే బీసీ రిజర్వేషన్ల చట్టానికి తక్షణమే రాష్ట్ర గవర్నర్ గా మీరు ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.రిజర్వేషన్లు ఆమోదించకుంటే తక్షణమే రాజీనామా చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు పెంచాల సతీష్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సేవా కార్యక్రమం





వేములవాడ (ప్రశ్న న్యూస్)మానవతా భావం మేలుకొలిపే కార్యక్రమాన్ని "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" మంగళవారం నిర్వహించింది. వరంగల్ వాసులు పోమార్ శ్రీనివాస్%-%లక్ష్మి దంపతులు అమావాస్య సందర్భంగా అందించిన సహకారంతో వేములవాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 60 మంది రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ, "ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు చిన్న సహాయం చేసినా, అది వారికి మనసుకు ధైర్యాన్ని ఇస్తుంది" అన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్,నక్క వేణు, చింతపంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.
ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.

# శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- మంగళగిరిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
-గూగుల్ రాకకు అదే కారణమన్న సీఎం చంద్రబాబు
-రాజకీయ ముసుగులో పెరిగిపోతున్న నేరాలు, విద్వేషాలు
-పోలీసుల కుటుంబ సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
-సోషల్ మీడియా నేరాలు పోలీసులకు పెను సవాలు



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

**గూగుల్ రాకకు అదే కారణం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు.

**పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లఢఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు.

**రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు**

సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.

**టెక్నాలజీతో నేరాల కట్టడి**

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు.

**పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ**

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్టార్‌బక్స్ తరహాలో అరకు కాఫీ, మిల్లెట్ ఔట్‌లెట్లు

-'మెప్మా-మన మిత్ర' యాప్‌ను ప్రారంభించిన సీఎం
-మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యం
-డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు అంతర్జాతీయ బ్రాండింగ్
-రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రొడక్ట్ క్లస్టర్ల ఏర్పాటుకు ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలను పొదుపు సంఘాల స్థాయి నుంచి ఉన్నతస్థాయి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక బృహత్ ప్రణాళికను ఆవిష్కరించారు. ప్రపంచ ప్రసిద్ధ స్టార్‌బక్స్ తరహాలో 'అరకు కాఫీ-మిల్లెట్' ఔట్‌లెట్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని, లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. "డ్వాక్రా సంఘాలు తయారుచేసే ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్, బ్రాండింగ్ కల్పించడం అత్యంత ముఖ్యం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తుల వారీగా 100 క్లస్టర్లను ఏర్పాటు చేయాలి. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, టూరిజం వంటి రంగాల్లో మహిళలకు ఉన్న అవకాశాలను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించాలి" అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం డ్వాక్రా మహిళల తలసరి ఆదాయం రూ.1,45,000గా ఉందని, దీనిని మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం వల్లే ఈనాడు తెలుగువారు ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్నారని, అదే స్ఫూర్తితో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ఆర్థిక క్రమశిక్షణే వారి బలం**

డ్వాక్రా మహిళల ఆర్థిక క్రమశిక్షణను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఒకప్పుడు నిరక్షరాస్యులుగా ఉన్న మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి అద్భుతాలు సృష్టించాం. ఈనాడు వారు రూ.20,739 కోట్లను పొదుపు చేయగలుగుతున్నారు. దీనికి రెట్టింపు మొత్తాన్ని బ్యాంకుల నుంచి రుణాలుగా పొందుతున్నారు. తీసుకున్న రుణాలను 99 శాతానికి పైగా తిరిగి చెల్లిస్తూ రికార్డు సృష్టిస్తున్నారు. ఇంతటి బలమైన నెట్‌వర్క్‌ను మనం సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన తెలిపారు. మహిళలకు గంటల్లోనే రుణాలు అందేలా చూడాలని, అవసరమైతే వారి పెట్టుబడులకు మార్గదర్శనం చేసేందుకు ఫండ్ మేనేజర్‌ను నియమించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు.

**సరికొత్త వ్యాపార అవకాశాలు**

కేవలం సంప్రదాయ ఉత్పత్తులకే పరిమితం కాకుండా, ఆధునిక వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. "అరకు కాఫీ, మిల్లెట్ల కలయికతో స్టార్‌బక్స్ తరహాలో ఆకట్టుకునే డిజైన్లతో ఔట్‌లెట్లు ఏర్పాటు చేయాలి. మహారాష్ట్ర తరహాలో బ్యాంబూ మిషన్ పాలసీపై అధ్యయనం చేసి వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలి. మునగాకు, గుర్రపు డెక్కతోనూ విలువైన ఉత్పత్తులు తయారు చేయవచ్చు. ఆక్వా రంగంలో సీవీడ్ కల్చర్‌ను ప్రోత్సహించాలి. డ్రోన్లు నడపడం నుంచి ఎగ్ కార్ట్, ఆక్వా కార్ట్, మిల్లెట్ కార్ట్ వంటి ప్రయోగాత్మక వ్యాపారాల వైపు వారిని ప్రోత్సహించాలి" అని వినూత్న ఆలోచనలను పంచుకున్నారు. టూరిజం రంగంలో హోం స్టేల నిర్వహణలో డ్వాక్రా మహిళలకు భాగస్వామ్యం కల్పించాలని చెప్పారు.

**టెక్నాలజీతో కొత్త సేవలు**

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి పలు డిజిటల్ సేవలను ప్రారంభించారు. మెప్మాకు సంబంధించిన 8 రకాల సేవలను అందించే 'మెప్మా-మన మిత్ర' యాప్‌ను ఆవిష్కరించారు. మెప్మా సభ్యులకు వర్చువల్ శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించిన 'ప్రగ్న్యా' యాప్‌ను కూడా ప్రారంభించారు. మెప్మా కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన 'అవని' వార్షిక సంచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా, బ్యాంకు నుంచి రూ.1.25 కోట్ల రుణం పొంది విజయవంతంగా వ్యాపారం నిర్వహిస్తున్న మంగళగిరికి చెందిన మహిళను అభినందించి, ఆమెకు చెక్కును అందజేశారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్ వర్చువల్‌గా పాల్గొనగా, సెర్ప్, మెప్మా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. సరయూ నది తీరాన 26 లక్షల దీపాలను వెలిగించి సరికొత్త రికార్డు సృష్టించారు. 2,100 మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇచ్చారు. దీపోత్సవంలో ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆ ప్రాంతమంతా స్వర్ణమయంగా మారింది. దీపోత్సవాన్ని వీక్షించడానికి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా సరయూ నదీ తీర ప్రాంతాలు కిక్కిరిశాయి. అనంతరం ఏర్పాటు చేసిన లేజర్ షో, లైట్ షోలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.కళాకారులు రామాయణ ఘట్టాన్ని ప్రదర్శించగా ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పర్యావరణహిత టపాసులు కాల్చారు. 1100 డ్రోన్లతో చేపట్టిన ప్రదర్శన కూడా ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ దీపోత్సవం రెండు గిన్నిస్ రికార్డులు నెలకొల్పింది. 26 లక్షల 17వేల దీపాలను వెలిగించడం సహా ఎక్కువ మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇవ్వడంతో గిన్నిస్ రికార్డు దక్కింది. దీపావళి సందర్భంగా బాల రాముని ఆలయాన్ని కూడా వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. 9వ దీపోత్సవంలో భాగంగా ఈ ఏడాది 26 లక్షలకు పైగా దీపాలను వెలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నదీ తీరం వెంబడి లక్షలాది దీపాలను వెలిగించారు. దీంతో నదీ తీరంలో భక్తులతో ఘాట్‌లు కిటకిటలాడుతున్నాయి.ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలో ఉన్న కళాకారుల రథాన్ని లాగారు. దీపాలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా అయోధ్యకు ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ ఏడాది మొదటి నుంచి జూన్ వరకు 23.82 కోట్ల మంది బాలరాముడిని దర్శనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో దాదాపు 50వేల మంది విదేశీయులు ఉన్నట్లు తెలిపారు. తొలిసారి దీపోత్సవం నిర్వహించిన 2017లో మొత్తం 1.78 కోట్ల మంది సందర్శించినట్లు యూపీ పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది ఆ సంఖ్యను అధిగమించినట్లు తెలుస్తోంది.అయోధ్యలో ఇంత గొప్ప దీపోత్సవాన్ని ఎవరూ ఊహించలేదని మాజీ ఎంపి రాంవిలాస్ వేదాంతి మహారాజ్ అన్నారు. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అసాధ్యాన్ని వాస్తవంగా మార్చారని కొనియాడారు. "అయోధ్యలో ఇంతటి అద్భుతమైన భక్తి ఉత్సవం జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. మరికొందరు సైఫాయి మహోత్సవాలను నిర్వహించడం, వారి స్వంత ఇళ్లను అలంకరించడంపై దృష్టి సారించగా, యోగి అయోధ్యలో దీపోత్సవ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ, దీపాల సంఖ్య పెరుగుతూనే ఉంది. యోగి ప్రపంచవ్యాప్తంగా హిందువులను గర్వంగా నిలబడేలా చేశారు. జాతీయ సాధువుల చిరకాల కలలను నెరవేర్చారు" అని ఆయన అన్నారు. నేడు అయోధ్య వెలుగు రాజధానిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

# జంక్ ఫుడ్ తో నష్టాన్ని ఇలా తిప్పికొట్టొచ్చు!

ఆధునిక జీవనశైలిలో భాగమైన జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందనే ఆందోళన చాలామందిలో ఉంది. అయితే, రన్నింగ్ వంటి కార్డియో వ్యాయామాలు చేయడం ద్వారా ఈ దుష్ప్రభావాలను చాలా వరకు తగ్గించుకోవచ్చని ఓ తాజా అధ్యయనం తేల్చిచెప్పింది. జంక్ ఫుడ్ తినే అలవాటు ఉన్నప్పటికీ, క్రమం తప్పని శారీరక శ్రమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ పరిశోధన స్పష్టం చేస్తోంది.ఐర్లాండ్‌లోని యూనివర్సిటీ కాలేజ్ కార్క్ పరిశోధకులు జరిపిన ఈ అధ్యయన వివరాలను మంగళవారం 'బ్రెయిన్ మెడిసిన్' అనే జర్నల్‌లో ప్రచురించారు. ఈ పరిశోధన కోసం కొన్ని ఎలుకలను ఎంపిక చేసి, వాటిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపునకు సాధారణ ఆహారం, మరో గ్రూపునకు కొవ్వు, చక్కెర అధికంగా ఉండే జంక్ ఫుడ్ అందించారు. ఏడున్నర వారాల పాటు సాగిన ఈ పరిశోధనలో, రెండు గ్రూపుల్లోని సగం ఎలుకలకు రన్నింగ్ వీల్స్ అందుబాటులో ఉంచారు.జంక్ ఫుడ్ తిన్నప్పటికీ, క్రమం తప్పకుండా రన్నింగ్ చేసిన ఎలుకలలో డిప్రెషన్ వంటి ప్రవర్తనా లక్షణాలు గణనీయంగా తగ్గినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యాయామం



చేయడం వల్ల శరీరంలోని హార్మోన్లు, పేగుల్లో జరిగే జీవక్రియల ప్రక్రియపై సానుకూల ప్రభావం పడుతుందని వారు కనుగొన్నారు. ముఖ్యంగా, జంక్ ఫుడ్ కారణంగా తగ్గిపోయే అన్సెరిన్, ఇండోల్-3-కార్బాక్సిలేట్, డియోక్సినోసిన్ వంటి మూడు కీలకమైన జీవక్రియలు.. వ్యాయామం వల్ల తిరిగి పాక్షికంగా పునరుద్ధరించబడినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ యవొన్నె నోలన్ మాట్లాడుతూ, "అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం వినియోగం పెరిగిన ఈ రోజుల్లో, జీవనశైలిలో మార్పుల ద్వారా మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో అర్థం చేసుకోవడానికి ఈ ఫలితాలు ఎంతగానో ఉపయోగపడతాయి" అని తెలిపారు. ఆహారంతో సంబంధం లేకుండా వ్యాయామం ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుందని కూడా ఈ అధ్యయనంలో తేలింది. అయితే, మెదడు పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలంటే మంచి పోషకాహారం కూడా ముఖ్యమేనని పరిశోధకులు సూచిస్తున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 22 అక్టోబర్2025

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసుల కృషి

**ఏసిపి శ్రీనివాస్ నాయుడు , రూరల్ సీఐ శంకర్ గౌడ్**

**యాదగిరిగుట్ట ప్రింటు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు**






యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని, సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిరంతరం జీవితాన్ని అంకితం చేసి పనిచేస్తున్నారని యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు , రూరల్ సిఐ శంకర్ గౌడ్ అన్నారు . పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం యాదగిరిగుట్ట లో యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎసిపి శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల విషయంలో పోలీసులది కీలకపాత్ర అని అన్నారు. పోలీసులకు అన్ని వర్గాల వారు, ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అనేకమంది పోలీసులు విధి నిర్వహణలో అమరులు అయ్యారని, వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్, అధ్యక్షులు బూడిద శ్రీహరి మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోలీసులు పనిచేస్తున్నారని , వారి సేవలను కొనియాడారు . అనేక మంది పోలీసులు తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేశారని అన్నారు. పోలీసులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని , అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని వారు పిలుపునిచ్చారు . సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లి విరిసేలా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు . ప్రతి సంవత్సరం వారిని స్మరించుకోవడంతోపాటు, వారి ఆశయ సాధనకు అంకితమై ప్రతి ఒక్కరం పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం చిత్రపటానికి యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ జర్నలిస్టులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాదయ్య ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్ , యూనియన్ అధ్యక్షులు బూడిద శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిహెచ్ శేఖర్ , ఆకుల గిరిబాబు , ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, సోలాపూర్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్ , సెక్రటరీ జనరల్ ఏలూరీ విక్రమ్ , కోశాధికారులు ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు కొల్ల సందీప్ రెడ్డి , బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులు క్రాంతి, సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ , బూడిద బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిఆర్ఈ శిక్షణ తరగతులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) స్థానిక సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రంలో గత మూడు రోజుల నుండి సి ఆర్ ఇ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. అనగా ఈ కార్యక్రమాన్ని రిహాబిలిటేషన్ కౌన్సిలర్ ఆఫ్ ఇండియా వారి అప్రూవల్ తో సెయింట్ ఆన్స్ మనోవికాసం కేంద్రం వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ హెడ్మాస్టర్ చట్లా సాయమ్మ , స్కూల్ ఇంచార్జ్ కీర్తి , ప్రొఫెసర్ డేవిడ్ రాజుగా, లీలప్రకాష్, , నంద్యాల కల్యాణి సిస్టర్, లతాబాయ్ మరియు రిసోర్స్ పర్సన్ అహ్మద్ అలీ, పాఠశాలలో ఉన్న ప్రత్యేక బాలబాలికలతో కలిసి ప్రారంభించారు. చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ యాక్ట్ టాపిక్ పైన ఈ ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ ప్రోగ్రాంలో 126 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 74 మంది హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా తరగతులు ప్రత్యేక విద్య చేసిన వారు కచ్చితంగా చేసుకోవాలి మీయొక్క పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకునే విధంగా శిక్షణ తరగతులు ఈ సెంటెన్స్ మనోవికాసం కేంద్రం లో నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ మూడు రోజులు శిక్షణ తరగతులు పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరికి 18 పాయింట్లు వారికి అందించడం జరుగుతుందని తెలియజేశారు. కచ్చితంగా ఇటువంటి సిఆర్ఐ కార్యక్రమాలకు ప్రత్యేక విద్య చేసిన వారు వెళ్లి తెలియని విషయాలు కూడా తెలుసుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక విద్య చేసినటువంటి ఐఆర్పీలు, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు, సెకండ్ గ్రేట్ టీచర్లు మరియు ఫిజియోథెరపీ సెంటర్ల వర్క్ చేస్తున్నటువంటి స్పెషల్ ఎడ్యుకేటర్స్ మరియు మానసిక నిపుణులు పాల్గొనడం జరిగినది.

# నడిరోడ్డు పై భారీ గొయ్యి..!!

**- ముందు జాగ్రత్త చర్యలు చేపట్టని అధికారులు. నాయకులు.**

**- అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.**






జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 21: మండలపరిధిలోని చింతలతండా మరియు లైన్ తండా గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి మృత్యు కూపంగా మారింది. ముఖ్యంగా, నడిరోడ్డుపై ఏర్పడిన భారీ గొయ్యి కారణంగా నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయని, స్కూల్ బస్సులు, ఇతర వాహనాలు బోల్తా పడే ప్రమాదం ఉంది. దీంతో భారీ గొయ్యి లో స్థానికులు కొన్ని చెట్ల కొమ్మలను, సంచులు ప్రమాద సూచిక బోర్డులాగా పెట్టారు. ఈ దుస్థితితో అధికారులపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..**

ప్రస్తుతం చింతలతండా మరియు లైన్ తండా రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. రోడ్డు మధ్యలో ఏర్పడిన లోతైన గొయ్యి , మరియు ప్రధాన రహరిపై గొయ్యి వాహనదారులకు అస్సలు కనిపించక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, నిత్యం ప్రయాణించే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, స్కూల్ బస్సులు ఈ గుంతల్లో ఇరుక్కుపోయే ప్రమాదం వుంది, పక్కకు జరిగి ప్రయాణించాలన్న పక్కన కూడా గుంతలు పడ్డాయి. దీంతో ప్రయాణికులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనన్న భయంతో స్థానికులు బిక్కుబిక్కు మంటున్నారు.

**- అధికారుల నిర్లక్ష్యం.**

రోడ్డుపై ప్రమాదకరమైన గొయ్యి ఏర్పడినా అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహం పెంచుతోంది. యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు తక్షణమే కలుగజేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజలు, ప్రయాణికుల రక్షణ దృష్ట్యా, జిల్లా అధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన రోడ్డు రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడాలని గట్టిగా కోరుతున్నారు. ఈ సమస్య పై స్థానిక ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించే పోలీసులు సమాజానికి ఆదర్శం

**- పోలీసుల సేవలు ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారం**

**- వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు : మైలారం రాము**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం పూర్వ కన్వీనర్ మైలారం రాము మంగళవారం "పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం" సందర్భంగా ప్రజల భద్రత, దేశ శాంతి కాపాడటంలో పోలీసులు చేస్తున్న సేవలు అపారమని, వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగాప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వేములవాడలో ఆయన పోలీసు అమరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మైలారం రాము మాట్లాడుతూ"దేశ పౌరులు భయభ్రాంతులేని జీవితం గడపగలుగుతున్నారంటే అది పోలీసుల కర్తవ్యనిబద్ధత ఫలితం. కుటుంబాల నుండి దూరంగా ఉండి,పగలు – రాత్రి తేడా లేకుండా ప్రజల భద్రత కోసం సేవలందిస్తున్న పోలీసులు నిజమైన ప్రజాసేవకులు," అన్నారు.

పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడుతూ "నేరాలను అదుపు చేయడం, తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి ముప్పులను ఎదుర్కోవడం ఎంతటి సాహసమో మనందరం గుర్తించాలి. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయి," అని తెలిపారు. అలాగే "పోలీసులు శాంతి భద్రతల రక్షకులు మాత్రమే కాదు, సమాజ స్థిరత్వానికి మూలస్తంభాలు. వారి ధైర్యం, పట్టుదల, ఓర్పు ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ప్రజలు కూడా పోలీసుల విధులకు తోడ్పడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొనేలా కృషి చేయాలి," అని మైలారం రాము పిలుపునిచ్చారు.

## లింగంపల్లిలో ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్





శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రేవంత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా షుగర్, బీపీ, కంటి, దంత, కిడ్నీ, స్త్రీ రోగాల వైద్యుల ద్వారా పరీక్షలు చేపట్టగా, వందలాది మంది లబ్ధిపొందారు. వృద్ధులు, మహిళలు, యువత అధికంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన మందులు, వైద్య సూచనలు అందించారు. రేవంత్ ముదిరాజ్ జన్మది శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, సామాజిక సేవకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు క్యాంప్‌కు హాజరయ్యారు. రేవంత్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు ప్రశంసించారు. ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో ఆయన ముందుండి సేవచేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాజ సేవే తనకు ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అవసరమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాంప్ విజయవంతం చేయడంలో ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు, యువత, వైద్య సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానికులు రేవంత్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలా ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరం ప్రజల మనసుల్లో సానుకూల స్పందనను రేకెత్తించింది. ఆరోగ్య సేవల ద్వారా రేవంత్ ముదిరాజ్ జన్మదిన వేడుక సామాజిక సేవా కార్యక్రమంగా మలచుకోవడం విశేషంగా నిలిచింది అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు.

## పోలీస్ సిబ్బంది తో దీపావళి జరుపుకున్న ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు



నాచారం(ప్రశ్న న్యూస్)దీపావళి పండుగను పురస్కరించుకుని ఎస్ఎస్ఎస్ యూవసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు, టపాకాయలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి మన సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. వారి సేవలు దేశానికి పునాదుల వంటివి అని తెలిపారు. సమాజం సురక్షితంగా ఉందంటే ఆది పోలీసుల కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడాల రాజా రెడ్డి, ఇంటెలెక్చువల్ ఫోరమ్ జేఏసీ కన్వీనర్ రాంబాబు,ఎస్ ఎస్ ఎస్ యూవసేన సభ్యులు ముసుకుల లోకేందర్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీవన్, సాయి ప్రసాద్, విజయ్ సింగ్, అరెల్లా శ్రీధర్, శ్రీకాంత్, అక్షంత్ పడాల, రాజు, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 22 అక్టోబర్2025

## బాసురేగడిలో ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసరెగడిలోని సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని కాంగ్రెస్ నేత మారేపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అమరవీరుల సంస్మరణం దినోత్సవం రోజున పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ పిఎస్ ఎస్సైలు శ్రీనివాస్, జి సురేష్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు జి శ్రీనివాస్, జి సురేష్ లో మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల త్యాగం మరువలేనిదని తెలిపారు. శాంతి భద్రత పర్యవేక్షణలో పోలీసులు శ్రమిస్తూ సంఘ విద్రోహ శక్తులను పార దోలుతూ ప్రజలు ప్రశాంతంగా ఉండేలా శ్రమిస్తున్నారని తెలిపారు. విత్రుహ శక్తులు, మావోయిస్టుల దాడుల్లో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేవని, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసురెగడి గ్రామంలో సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాలలో పోలీసుల అమరవీరుల దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మారేపల్లి సుధాకర్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని తెలిపారు. దేశంలో 100 కోట్ల మంది ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే పోలీసులే కారణమన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు ముఖ్యమని, ఇందుకు పోలీసులను ప్రశంసించాల్సిందేనని పేర్కొన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

ఆ పాఠశాల ఫాదర్ బెన్నీ ఫాదర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని సూచించారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లిలో అగ్ని ప్రమాదం

### సోఫా సెట్ల దుకాణానికి నిప్పు

### దగ్ధమైన సోఫా సెట్లు

### భారీ ఎత్తున ఆస్తి దగ్ధం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో దీపావళి రోజున అగ్ని ప్రమాద చోటుచేసుకుంది. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఓ సోఫా సెట్ దుకాణానికి నిప్పు అంటుకుంది. దీంతో నిమిషంలో భారీ ఎత్తున మంటలు చెలరేగి చూస్తుండగానే షాపులోని సోఫా సెట్లన్నీ ఖాళీ బూడిదయ్యాయి. అయితే ఈ అగ్ని ప్రమాద ఎలా జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయి. దసరా సందర్భంగా తపాకాయలు కాల్చే సమయంలో నిప్పురవ్వలు వెళ్లి సోఫా సెట్ల పైన పడిందా? లేక వేరే విధంగా ఏమైనా అగ్ని ప్రమాదం జరిగిందా అని అనుమానాలు కలుగుతున్నాయి. వెంటనే ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పాయి. అయితే ఈ ఘటనలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## మినీ బస్సు బీభత్సం

### బ్రేకులు ఫెయిల్ కావడంతో బైక్ ల పైకి దూసుకెళ్లిన బస్సు

### మూడు ద్విచక్ర వాహనాల పైకి దూసుకెళ్లిన మినీ బస్సు

### ఒకరు మృతి ఇద్దరికీ గాయాలు




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట ఎక్స్ రోడ్ వద్ద ఓ మినీ బస్సు బీభత్సం సృష్టించింది. మేడ్చల్ వైపు నుండి డబిల్పూర్ గ్రామం వైపు వెళుతున్న మినీ బస్సు బ్రేక్స్ ఫెల్ కావడంతో మూడు ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లిందని పోలీసు తెలిపారు . మొదట మినీ బస్సు డివైడర్ ను ఢీ కొట్టి అనంతరం రోడ్డుపై నుండి మేడ్చల్ వైపు వస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడ మృతిచెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డారని మేడ్చల్ పోలీసులు తెలిపారు. మృతుడు కామారెడ్డి జిల్లా మంజేపల్లి కి చెందిన మాలోతు శ్రీనివాస్ గా గుర్తించారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంత సమాజం కోసం 24 గంటలు శ్రమిస్తున్న పోలీసులు : కలెక్టర్ సత్యప్రసాద్

### -సమాజానికి పోలీసుల సేవలు చిరస్మరనీయం : ఎస్పీ అశోక్ కుమార్

### -శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యం





జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీయేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.మనం సమాజంలో శాంతియుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామంటే బోర్డర్స్‌లో పనిచేస్తున్న సైనికులు గాని, సమాజంలో 24 గంటల పనిచేస్తున్న పోలీసు వారే కారణమన్నారు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.సమాజానికి పోలీసుల సేవలు చిరస్మరనీయం అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.పోలీసులు అమరవీరుల వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీయేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 97 సంవత్సరాల రోగికి శస్త్ర చికిత్స

### శస్త్ర చికిత్స విజయవంతం

### మెడిసిటీ హాస్పిటల్లో ఆనందోత్సవాలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్)మూత్రాశయ బాహ్య ద్వారానికి ఏర్పడిన అడ్డంకిని సరిచేయడానికి వీలుగా 97 సంవత్సరముల రోగికి
తూర్ప అనబడే శస్త్ర చికిత్సను మేడ్చల్ జిల్లా ఘనాపూర్ లో ని మెడిసిటీ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.మూత్ర విసర్జన సరైన మోతాదులో కాకపోవడం, మూత్ర విసర్జనపై పట్టు లేకుండా లీకేజి జరుగుతుండడం తో పాటూ అత్యవసరంగా మూత్ర విసర్జన చేయాల్సి రావడం లేక పోతే మూత్రమే రాక పోవడం లాంటి పలు సమస్యలతో భాదపడుతున్న అజీజ్ అనబడే రోగి పలు ఆసుపత్రులు తరిగిన తర్వాత మెడిసిటి హాస్పిటల్స్ వైద్యులను సంప్రదించారు. 97 సంవత్సరముల వయస్సున్న అజీజ్ పడుతున్న ఇబ్బందులకు క్లిష్టమైన శస్త్ర చికిత్స నిర్వహించడం ద్వారా మెడిసిటీ హాస్పిటల్ ఒక ప్రత్యేక ఘనత సాధించింది.
మెడిసిటి హాస్పిటల్స్ కు చెందన యూరాలజి విభాగపు వైద్యులు ఇబ్బందులతో హాస్పిటల్ కు వచ్చిన రోగిని పరిశీలించి మూత్రాశయం నుండి మూత్రం వెలుపలికి వచ్చే ద్వారానికి అడ్డంకులు ఏర్పడడం కారణంగా నిరపాయమైన ప్రోస్టాటిక్ హైపర్‌ప్లాసియా అనబడే వ్యాధితో భాదపడుతున్నట్లు నిర్ధారించారు. దీనిని సరిచేయడానికి ప్రోస్టేట్ యొక్క ట్రాన్స్‌యురెత్రల్ రిసెక్షన్ అనబడే శస్త్ర చికిత్సను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రోగి వయస్సు కారణంగా సర్జరీలో ఇబ్బందులు ఎదురవుతాయని ఊహించిన డా. నితేష్, కన్సల్టెంట్ యూరాలజిస్టు, ఆండ్రాలడిస్తు, యూరో ఆంకాలజిస్టు, మెడిసిటి హాస్పిటల్ నేతృత్వంలోని వైద్య బృందం తగు జాగ్రత్తలు తీసుకొని శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ శస్త్ర చికిత్సకు డా. పి బి బెనర్డీ హెచ్ ఓ డి , అనస్థీషియాలజీ విభాగం నేతృత్వంలోన డా. గోపాల కృష్ణ, అనస్థీషియాలజి, మెడిసిటి హాస్పిటల్స్ బృందం సహాయసహకారాలు అందించింది.శస్త్ర చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకొని మూత్ర విసర్జన లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయగలుగుతున్నారు. ఆరోగ్యం పూర్తి స్థాయిలో మెరుగుపడిన పిమ్మట రోగిని హాస్పిటల్ నుండి డిశ్చార్చి చేసి పంపిన తర్వాత ఆయన సాధారణ జీవనాన్ని గడపగలుగుతున్నారు.ఇలా 97 సంవత్సరముల రోగికి విజయవంతంగా ఎలాంటి క్లిష్టమైన సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలో చికిత్స అందించిన డా. నితేష్ బట్టల మాట్లాడుతూ రోగి వయస్సు కారణంగా శస్త్ర చికిత్స సంక్లిష్టంగా మారుతుందని ఎందుకంటే ఆ వయస్సులో ఉన్నట్టుండి ఇతరత్రా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. దీంతో అన్ని రకములుగా రోగి ఆరోగ్య పరిస్థితులను పూర్తిగా అంచనా వేసుకొని ఎన్నో జాగ్రత్తలు తీసుకొని శస్త్ర చికిత్స నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. అయినప్పటికీ మెడిసిటి వైద్య బృందం విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేసి రోగిని ఆరోగ్యంగా ఇంటికి పంపించి సాధారణ జీవనాన్ని సాగించేలా చూడడం ద్వారా చక్కటి ప్రణాళికతో ఎంత సంక్లిష్టమైన రోగానికైనా చికిత్స అందించగలమనే ధీమాను వ్యక్తం చేసిందన్నారు.
ఈ శస్త్ర చికిత్స విజయవంతం చేయడం వెనుక ,ఎం ఐ ఎం ఎ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె శివరామకృష్ణ ఐనిష్ మర్చంట్, సీఈఓ, మెడిసిటి హాస్పిటల్స్ డా. గీత, డైరెక్టర్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్, మెడిసిటి హాస్పిటల్స్ డా. సల్మాన్ సాదిక్, యూనిట్ హెడ్, మెడిసిటి హాస్పిటల్స్ తో పాటూ ఇతర వైద్య బృందం కృషి ఎంతగానో ఉంది.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం





### జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే

### చందుర్తిలో ఘనంగా పోలీస్ అమరవీరుల ఫ్లాగ్ డే నిర్వహణ

### అమరవీరుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ పరామర్శ

### - శ్రద్ధాంజలి

### పోలీసుల త్యాగాన్ని స్మరిస్తూ రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, 2కె రన్ కార్యక్రమాలు



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ నియోజకవర్గం,చందుర్తి మండలం, లింగంపేట గ్రామ శివారులో పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.
క్రమంలో, సాయుధ పోలీసులు "శోక్ శ్రస్త్" చేసి మరణించిన అమరవీరులను స్మరించి, గత ఏడాది నుండి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో మరణించిన 192 మంది పోలీసుల పేర్లను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమని, వారి స్ఫూర్తితో భద్రతా చర్యల్లో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.అమరవీరుల కుటుంబాల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు హామీ ఇచ్చి, జ్ఞాపికలు పంపిణీ చేశారు. మంగళవారం నుండి ఈనెల 31 తారీఖు వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, 2కె రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సీఐలు, ఎస్సైలు,పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 22 అక్టోబర్2025

## కార్తీక మాసానికి ముస్తాబవుతున్న

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం







**సత్యనారాయణ వ్రతాల కోసం సర్వం సిద్ధం**

**పాత గుట్టలో కూడా సత్యనారాయణ వ్రతాలకు అన్ని ఏర్పాట్లు**

**భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ**


**భక్తులు ఏవైనా ఇబ్బందులకు గురైతే ఈవో దృష్టికి తీసుకురావాలని సూచన**

**భద్రతా సిబ్బంది, ఆలయ సిబ్బంది భక్తుల పట్ల ప్రేమతో బాధ్యతతో ఉండాలని ఈఓ ఆదేశం**

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కార్తీక మాసానికి ముస్తాబవుతుంది. ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాసం ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు అధికంగా యాదగిరి క్షేత్రంలో ఈ కార్తీక మాసంలో శ్రీసత్య నారాయణస్వామి వ్రతాలు జరిపించేందుకు ఆసక్తి కనబరుస్తారు. వ్రత పూజల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొండ దిగువన ఉన్న సత్యనారాయణస్వామి వ్రత మండపంలోని రెండు హాల్ ను సిద్ధం చేశారు. పూజ సామాగ్రి, వ్రత పీటలను, వ్రతంలో ఉపయోగించే ప్రసాదాలను ప్యాకింగ్ చేసి సిద్ధం చేశారు. అలాగే సత్యనారాయణ స్వామి వ్రత మండపం ముందు షేడ్స్ వేస్తున్నారు. కార్తీకమాసం లో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటం తో సత్యనారాయణ స్వామి వ్రత మండపం వద్ద ప్రసాద విక్రయ శాలను ఏర్పాటు చేస్తున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న పాతగుట్టలో సైతం భక్తులు వ్రతాలను జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు.

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో కార్తీక మాసం నెల రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు 6 బ్యాచ్ లుగా వ్రతాలను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మొదటి బ్యాచ్ ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు, రెండో బ్యాచ్ ఉదయం 9గంటల నుంచి 10 గంటల వరకు, మూడో బ్యాచ్ 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, నాల్గవ బ్యాచ్ మధ్యాహ్నం 1గంటల నుంచి 2గంటల వరకు, ఐదో బ్యాచ్ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, ఆరో బ్యాచ్ సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే యాదగిరీశుడి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నాలుగు బ్యాచ్లుగా వ్రతాలు నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. మొదటి బ్యాచ్ ఉదయం 9గంటలకు, రెండో బ్యాచ్ 11గంటలకు, మూడో బ్యాచ్ మధ్యాహ్నం 2గంటలకు, నాల్గవ బ్యాచ్ సాయంత్రం 4గంటలకు నిర్వహిస్తారు. అలాగే కార్తీక వచ్చే నెల 5వ తేదీన కార్తీక శుద్ధ పూర్ణిమ నేపథ్యం లో యాదగిరిగుట్ట కొండకు దిగువన ఉన్న సత్య నారాయణస్వామి వ్రత మండపంలో ఉదయం 5గంటల నుంచి రాత్రి 7గంటల వరకు 8 బ్యాచ్ లుగా వ్రతాలు నిర్వహించనున్నారు. ప్రతి గంటకు ఒక్క బ్యాచ్ చొప్పున 8 బ్యాచ్లు నిర్వహిస్తామని ఇప్పటికే ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా పాతగుట్ట ఆలయం లో కార్తీక పౌర్ణమి రోజు 6 బ్యాచ్లుగా వ్రతాలను భక్తులచే జరిపిస్తామని ఈవో తెలిపారు. అదేవిధంగా భక్తుల భద్రతపై ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించరాదని ఓపికతో సమన్వయం పాటించాలని ఈవో సూచించారు.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

**రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**
ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

**టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:**
- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకొని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

**టీకా విషయంలో ఇలా చేయకూడదు:**
- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

**గుండెపోటుకు కారణాలు**

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.
ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక



# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రారావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు. ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్ళు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు.

బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఽ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిధియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ఽ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఽ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

PRAJA PRASHNA
ప్రజా ప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 22 అక్టోబర్2025

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ బిల్లు - రాజకీయ ఆటనా.? చిత్తశుద్ధా.?

**"బీసీ బంద్" రాజకీయ పరిణామా పార్టీల పేరు కోసమా.?**

**సర్పంచ్ నుండి ఎంపీ పదవుల వరకు బీసీ బిల్ అమలు చేస్తారా.?**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గ సంక్షేమం కోసం నిరంతర పోరాటం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ సహా పలు ఇతర పార్టీలతో పాటు రాష్ట్రంలోని అనేక బీసీ సంఘాలు ఏకంగా ముందుకొచ్చి ఈనెల 18 (శనివారం) "బీసీ బంద్" నిర్వహించడం హర్షణీయంగా ఉందని అనిపిస్తోంది. కానీ ఈ బిల్లును అమలు చేయడంలో ప్రభుత్వాలు ముందుకు వస్తాయా సర్పంచ్ నుండి ఎంపీ వరకు పోటీ చేసే అభ్యర్థులకు బిసి రిజర్వేషన్ అమలు చేస్తారా.?

**బంద్ ఆహ్వానించిన బీసీ సంఘాల ఉద్దేశ్యం స్పష్టంగా ఉంది..**

తెలంగాణలో బీసీ వర్గానికి 42 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధం చేయించుకోవడం. అయితే ఈ బిల్లు రాష్ట్రంలో మాత్రమే పరిమితం కాకుండా కేంద్రంలో కూడా ఆమోదం అవసరం ఉండటం వలన, రాజకీయ వాస్తవాలు కాస్త విరుచుకుపడుతున్నాయి.

**రాజ్యాంగ సవరణ అవసరం..**

ప్రస్తుతం బీసీ బిల్లు అమలుకు ప్రత్యేక చొరవ అవసరం. 42 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధం చేయాలంటే భారత రాజ్యాంగంలో ప్రత్యేక సవరణలు చేయించాలి.ఈ సవరణ సాధించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వ సహకారం తప్పనిసరి. ఈ నేపథ్యంలో బిల్లు ఆమోదానికి ప్రధాన పాత్ర కేంద్ర బీజేపీ చేత ఉందని రాజకీయ విశ్లేషకులు గుర్తిస్తున్నారు.

అయితే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అంశంపై తారుమారు వైఖరి చూపడం, పలు సందర్భాల్లో చెల్లని జీఓలు, ఆర్డినెన్స్‌లు జారీ చేయడం ద్వారా ప్రజల లో ఉత్పన్నమయ్యే ఆందోళనను గంభీరంగా పెంచింది. ఈ రాజకీయ విరోధం నేపథ్యంలో బంద్ సందర్భంగా రాజకీయ నేతల ప్రకటనలు చురుకైన చర్చలకు దారితీస్తున్నాయి.

**బీజేపీ ప్రతినిధుల విరోధం – మద్దతు..**

ఆశ్చర్యకరంగా నిర్వహించిన బీసీ బంద్‌కు తెలంగాణ బీజేపీ నాయకత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించడం, రాజ్యాంగ సవరణకు కేంద్ర బీజేపీ మద్దతు తప్పనిసరి అనే సత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే,రాజకీయ వ్యంగ్యం సృష్టిస్తోంది. స్థానిక రాజకీయ విశ్లేషకులు "రాష్ట్ర బీజేపీ మద్దతు ప్రకటించడం, కానీ బిల్లు ఆమోదానికి కేంద్ర బీజేపీ ముందడుగు తప్పనిసరి" అని చెబుతున్నారు. కానీ కేంద్రలో ఉన్న బిజెపి అధిష్టానం బీసీ బిల్లుకు సహకరిస్తుందా.?

**జనసమూహ ప్రతిస్పందన..**

ప్రజలు ఈ బంద్‌ను సామాజిక చైతన్య సూచికగా చూస్తున్నారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం నిరంతర పోరాటం, ఏకతాటిపై రాజకీయ వైవిధ్యాలను మించిపోయి సమూహ చైతన్యాన్ని పునరుద్ధరిస్తోంది. ఆందోళన శాంతియుతంగా, కానీ ప్రభావవంతంగా సాగుతుందని స్థానిక నేతలు, సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**రాజకీయ అంతరంగాలు..**

ఈ పరిస్థితిలో, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతల వాణిజ్య వ్యూహాలు, బిల్లు ఆమోదం కోసం రాజకీయ ఒత్తిళ్లు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మధ్య సంబంధాలను మరింత ఆసక్తికరంగా చేస్తాయి.

**రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం..**

బీసీ బంద్ కేవలం ప్రజా నిరసనగా మాత్రమే కాదు, రాజకీయ వర్గాల వ్యూహాలను పరీక్షించే వేదికగా మారింది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్ర–రాష్ట్ర రాజకీయాల కలయిక, రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లను, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది. బిల్లు ఆమోదం, రాజ్యాంగ సవరణ, కేంద్ర–రాష్ట్ర మధ్య చర్చలుఇవి పౌరులకు, రాజకీయ వర్గాలకు, సమాజానికి అన్ని రకాల సూచనలు ఇస్తున్నాయి.

**విశ్లేషకుల భావన..**

బీసీ బంద్ స్థాయిలో ప్రజల మద్దతు, కానీ బిల్లు ఆమోదానికి నిజమైన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉందని రాజకీయ వాస్తవం ప్రజలలో విరోధాన్నిచ్చినప్పటికీ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు నల్లబండబోడు గ్రామ విద్యార్థిని ఎంపిక..!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 21: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని నల్ల బండ బోడు ఆదివాసి గ్రామానికి చెందిన విద్యార్థిని ముక్తి మశ్రేఖ మహబూబ్ నగర్ జిల్లా, గండుగలపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో పదవ తరగతి చదువుతోంది , రాష్ట్రస్థాయిలో బాలికల విభాగంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో తన జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిపింది. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముక్తి మశ్రేఖ కు జాతీయస్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపిక చేశారు. వాలీబాల్ లో మంచి ప్రతిభ కనబరుస్తున్న మశ్రేఖాను, నల్ల బండ బోడు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ధ్వంసమైన రహదారులు..!! - ప్రభుత్వానికి తెలిసేలా బీఆర్ఎస్ డిజిటల్ క్యాంపెయిన్..



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 21: ధ్వంసమైన రహదారుల తీరుతెన్నులను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. దీనిలో భాగంగా కొత్తగూడెం- ఖమ్మం రహదారి మార్గంలోని జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా వద్ద ధ్వంసమైన ప్రధాన రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ. ప్రధాన రహదారులు గుంతలమయమై ప్రమాదభరితంగా ఉన్నాయని, దురదృష్ట వేశాత్తు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి రహదారులకు వెంటనే మరమ్మతులు చేపించాలాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## మల్లారం గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి లత..!!



తల్లాడ, అక్టోబర్ 21 (ప్రశ్నన్యూస్): మల్లారం గ్రామ పంచాయితీ నందు జిల్లా పంచాయితీ అధికారి శ్రీమతి ఆర్ఎస్పి లత ఆకస్మిక తనిఖీ చేశారు పంచాయితీ రాజ్ విభాగంలో ప్రతి వారం తనిఖీ యాప్ నిర్వహించవలసి ఉంటుంది దానిలో భాగంగా మల్లారం గ్రామ పంచాయితీ ని జిల్లా పంచాయితీ అధికారి తనిఖీ చేయడం జరిగింది. అట్టి తనిఖీల్లో భాగంగా గ్రామ పంచాయితీ రికార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠ ధామం లను పరిశీలించారు. తదుపరి కార్యదర్శి కి ఇంటి పన్నుల వసూళ్లు గురించి పారిశుధ్య%శీ% గురించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిడిఓ సురేష్ బాబు, పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియ, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరికీ వారే.. యమునా తీరే

**-కాంగ్రెస్ నేతలను కట్టడి చేసే వారే లేరా?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న మాటే కానీ ఆ పార్టీ నేతల్లో ఉత్సాహం మాత్రం కనిపించడం లేదు. పైగా వీలయినప్పుడు తమ అసంతృప్తిని, అసహనాన్ని వెళ్లగక్కేందుకు నేతలు ఏ మాత్రం వెనకాడటం లేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ ను దారుణంగా దెబ్బతీసేది ఆ పార్టీ నేతలేనన్న కామెంట్స్ గాంధీభవన్ దాకా వెళ్లినప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు. నేతల మధ్య విభేదాలు, అసంతృప్తుల విషయంలో హస్తినలోని పార్టీ నాయకత్వం కూడా జోక్యం చేసుకోవడం లేదు. రాహుల్ గాంధీ ఎన్నికలకు ముందు తెలంగాణలో అనేక దఫాలు పర్యటించి ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేస్తున్నారు? నేతల మధ్య సమన్వయం ఉందా? అన్న దానిపై కనీసం ఇక్కడకు వచ్చి ఒక్క సమావేశాన్ని కూడా పెట్టలేదు.

**పెద్దాయన ఆక్రోశాన్ని..**

దీంతో కాంగ్రెస్ లో ఎవరికి వారే యమునా తీరు అన్న చందంగా తయారైంది. జగిత్యాల పర్యటనలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను సీనియర్ నేత జీవన్ రెడ్డి నిలదీసినంత పనిచేశారు. కాంగ్రెస్ ను సుదీర్ఘకాలంగా అంటిపెట్టుకున్న వారికి కాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేశానికి లోనయ్యారు. జగిత్యాల నియోజకవర్గానికి ఏ మంత్రి వెళ్లినా జీవన్ రెడ్డి తన వర్గానికి అన్యాయం జరుగుతుందంటూ గళమెత్తుతున్నారు. కానీ ఆయనను పిలిచిఆయన సమస్యలు ఏంటో తెలుసుకుని వాటిని పరిష్కరించుకునే వారు లేరు. దీంతో జీవన్ రెడ్డి అనుచరులు ఆగ్రహంగా ఉన్నారు. అక్కడ పేరుకు ప్రతిపక్షం లేదన్న మాటే కానీ కాంగ్రెస్ లోని నేతలే విపక్షంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**నేతలు బాహాటంగానే..**

ఇటీవల జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తాను కూడా ముఖ్యమంత్రిని అవుతానంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిత్యం పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇక కొండా దంపతుల వ్యవహారం ఎవరూ చెప్పాల్సిన పనిలేదు. మేడారం టెండర్ల వ్యవహారం కూడా బహిరంగంగానే వివాదంగా మారింది. దీంతో జనంలో పార్టీ పలుచన అయింది. అయినా సరే ఇక్కడి నాయకత్వం కాకుండా ఢిల్లీ స్థాయిలో సీరియస్ గా చర్యలు తీసుకుంటే తప్ప నేతలు దారిలోకి రారు. కానీ పార్టీ అగ్ర నాయకత్వం మాత్రం ఆ చర్యలు చేపట్టడం లేదు. దీంతో కాంగ్రెస్ నేతలు పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. ఇది పార్టీకి మరింత నష్టం చేకూర్చనుంది.

# నల్లగండ్ల హుడా లేఔట్‌లో అక్రమ నిర్మాణ జోరు

**-చర్యలకు వెనుకాడుతున్న అధికారులు**

**-అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**-రాజకీయ నాయకుల పేరుతో వెలుస్తున్న వైనం**



శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్)శేర్లింగంపల్లి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల హుడా లేఔట్ ప్లాట్ నెంబర్ 315 ఎల్ ఐ జి, లో బిల్డర్‌కు జిహెచ్ఎంసి స్టిల్ ప్లస్ టూ (మూడు అంతస్తుల) భవన అనుమతి మాత్రమే మంజూరు చేయగా దీనిని ఉల్లంఘిస్తూ స్టిల్ ప్లస్ 6 అక్రమ అంతస్తులు నిర్మించడం తీవ్రమైన వివాదానికి దారితీసింది.

భవనం నిర్మాణ దశలోనే ఈ అక్రమ నిర్మాణంపై శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులచే నోటీసులు కూడా జారీ చేయబడినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా బిల్డర్ తన రాజకీయ పలుకుబడితో నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అధికారుల హెచ్చరికలు, చట్టపరమైన నోటీసులు అన్నీ విస్మరించి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్న ఈ బడా బిల్డర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు అక్రమ నిర్మాణదారుల నుండి వారేగా ఆర్థిక లావాదేవీలు రావడం వలనే కఠినంగా వ్యవహరించడం లేదని అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వెనక లచాలే కారణమా.? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అధికారులే తికమక పడేలా ఒత్తిడులు పెడుతున్న ఈ బిల్డర్‌పై ఇకనైనా శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది ఇతరులకు కూడా ఉదాహరణగా మారుతుంది" అని స్థానికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల పేరు చెబుతూ భారీగా అక్రమ నిర్మాణాలు చేయడం ఇక్కడ సర్వసాధారణంగా మారిందని రాజకీయ నాయకుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలు చేయవచ్చా దానిపై అధికారులు చర్యలు తీసుకోరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు.పట్టణ ప్రణాళిక నియమాలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోకపోతే శేర్లింగంపల్లి జోనల్లో ఇలాంటి అక్రమ నిర్మాణాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని శేర్లింగంపల్లి నగరవాసులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణం పై వెంటనే చర్యలు తీసుకోవాలని కూల్చివేతలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588